ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాబోయే 25 ఏళ్ళలో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని మళ్లీ ఏనాటికీ ఎదగని స్థాయికి అణచివేస్తామని - హోంమంత్రి అమిత్ షా చెప్పారు.
3. 8వ ఇండియా వాటర్ వీక్-2024ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు
4. చైనాలోని హులున్‌బుయిర్‌లో జరిగిన ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ 2024లో, భారత్ - దక్షిణ కొరియాను 4-1 గోల్స్ తో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.

-------

**GUJARAT-PM**

ప్రస్తుత కాలం భారతదేశానికి స్వర్ణ కాలం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. దేశం ప్రస్తుతం అమృత్ కాలాన్ని చూస్తోందని, రాబోయే 25 ఏళ్లలో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. వికసిత్ భారత్ దార్శనికతను సాధించడంలో గుజరాత్ కీలక పాత్ర పోషిస్తుందని మోదీ అన్నారు. ఈరోజు అహ్మదాబాద్‌లోని GMDC గ్రౌండ్‌లో 8 వేల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ప్రధానమంత్రి ప్రసంగించారు. అహ్మదాబాద్, భుజ్ ల మధ్య - దేశంలోని మొట్టమొదటి నమో భారత్ ర్యాపిడ్ రైలు, మరో ఆరు వందే భారత్ రైళ్లను మోదీ ఈరోజు వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి - సమాజంలోని ప్రతి వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం గత 100 రోజుల్లో కీలక అభివృద్ధి నిర్ణయాలు తీసుకుందన్నారు. గత 100 రోజుల్లో రైలు, రోడ్డు, ఓడరేవు, విమాన కనెక్టివిటీకి సంబంధించిన అనేక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని చెప్పారు. కొత్తగా ప్రారంభించిన నమో భారత్ ర్యాపిడ్ రైల్ - మధ్యతరగతి

కుటుంబాలకు సౌకర్యవంతమైన ఇంటర్ సిటీ రైలు రవాణాను అందిస్తుందని మోదీ అన్నారు. రాబోయే కాలంలో దేశంలోని ఇతర ప్రాంతాలలో నమో భారత్ ర్యాపిడ్ రైల్ ప్రారంభానికి సంబంధించిన ప్రణాళికలను కూడా ప్రధానమంత్రి ఆవిష్కరించారు.

**NSD**

**VANDE BHARAT**

నాగపూర్ – సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్ నుంచి వర్చువల్ గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలుకు స్వాగతం పలికేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో దక్షిణ మధ్య రైల్వే ఏర్పాట్లు చేసింది. వందే భారత్ రైలు నాగపూర్ లో సాయంత్రం 5 గంటలకు బయల్దేరి మొత్తం 585 కిలోమీటర్లు ప్రయాణించి, రాత్రి 12 గంటల 15 నిమిషాలకు సికింద్రాబాద్ స్టేషన్ కు చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి నాగపూర్ వందేభారత్ ఎక్స్ ప్రెస్ మధ్యాహ్నం ఒంటి గంటకు బయల్దేరి రాత్రి 8 గంటల 20 నిమిషాలకు నాగ్ పూర్ చేరుకుంటుంది. కాగా సేవాగ్రాం, చంద్రపూర్, బల్లార్షా, రామగుండం, ఖాజీపేటల్లో ఈ రైలు ఆగుతుంది.

**MSL**

**J&K-AMIT SHAH**

జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పునరుజ్జీవింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అక్కడ అది మళ్లీ ఏనాటికీ ఎదగని స్థాయికి అణచివేస్తామని - బీజేపీ సీనియర్ నేత, హోంమంత్రి అమిత్ షా అన్నారు. కిష్త్వార్‌లోని పాద్దేర్ - నాగ్ సేని లో మాజీ మంత్రి సునీల్ శర్మకు మద్దతుగా ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ అమిత్ షా - నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ మేనిఫెస్టోల్లో - ఉగ్రవాదులను విడుదల చేయడం గురించి మాట్లాడుతున్నందున ఉగ్రవాదాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమి జమ్ము కాశ్మీర్ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని షా అన్నారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఆర్టికల్ 370ని పునరుద్ధరిస్తామని ఎన్‌సీ-కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. పహారీలు, గుజ్జర్లు తదితరుల నుంచి రిజర్వేషన్లు లాక్కుంటారని, బీజేపీ ఇచ్చిన రిజర్వేషన్లను లాక్కుంటారని ఆయన అన్నారు. పక్షం రోజుల వ్యవధిలో జమ్మూలో అమిత్ షా పర్యటించడం ఇది రెండవసారి. ఈ నెల 6, 7 తేదీలలో జమ్మూలో తన రెండు రోజుల పర్యటన సందర్భంగా, హోం మంత్రి జమ్మూకాశ్మీర్ శాసనసభ ఎన్నికల కోసం BJP మేనిఫెస్టోను విడుదల చేసి, కార్మికుల సమావేశంలో ప్రసంగించారు. ఈ నెల

18న మొదటి దశలో పోలింగ్ జరగనున్న కిష్త్వార్, దోడా, రాంబన్ లోని 8 అసెంబ్లీ స్థానాలతో సహా 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈరోజు ప్రచారం ముగుస్తుంది.

**NSD**

**REV INDIA WATER WEEK**

8వ ఇండియా వాటర్ వీక్-2024ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 40 దేశాల నుంచి రెండు వందల మంది ప్రతినిధులతో సహా దాదాపు నాలుగు వేల మంది పాల్గొంటారు. వందకు పైగా ఎగ్జిబిటర్లు, స్టార్టప్‌లు ఎగ్జిబిషన్ల సందర్భంగా - నీటి రంగంలో తమ పథకాలను ప్రదర్శిస్తాయి.
న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ప్రారంభోత్సవ సదస్సులో ప్రసంగిస్తూ - జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ మాట్లాడుతూ - మంచి నీటి నిర్వహణ దేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నీటి వనరుల రంగంలో ప్రపంచ స్థాయి పరిశోధకులు, నిపుణులు, ఆవిష్కర్తలు, భాగస్వాముల నుండి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరించేందుకు ఈ కార్యక్రమం అంతర్జాతీయ వేదికగా ఉపయోగపడుతుందని దేబశ్రీ ముఖర్జీ అన్నారు. సమ్మిళిత నీటి అభివృద్ధి, నిర్వహణ కోసం భాగస్వామ్యం – సహకారం అనేది ఈ కార్యక్రమం ఇతివృత్తం.
నీటి సంరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భజలాల పునరుత్పత్తి, నీటి సరఫరా, నీటి పంపిణీలో పొదుపు, దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీల నుండి నీటి నిర్వహణలో ఉత్తమ పద్ధతులను అవలంబించడాన్ని ఈ కార్యక్రమం సమీక్షిస్తుందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**PRAJA PALANA**

రేపు ఉదయం హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించే ప్రజాపాలన దినోత్సవం అధికారిక కార్యక్రమాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేస్తారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో మంత్రులు, ఇతర ప్రముఖులు జాతీయ జెండాను ఎగురవేస్తారు. అప్పటి హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసినందుకు గుర్తుగా రేపు జరుపుకునే కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవంగా జరుపుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినంగా జరుపుకుంటుంది.

1948 సెప్టెంబరు 17న, హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుండి ఇండియన్ యూనియన్‌లో విలీనమైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో అన్ని కేంద్ర బలగాలు కవాతు నిర్వహిస్తాయి. సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి. హైదరాబాద్ విమోచన దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. కేంద్ర హోం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

MSL

**MILAD**

మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లింలు ఈరోజు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. ఈసందర్భంగా రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, వస్త్రదానం, ప్రార్థనా సమావేశాలు నిర్వహించారు. ఇస్లాం సంబంధిత అంశాలపై పోటీలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ లో దాదాపు 24 చోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. మసీదుల వద్ద బహిరంగ సభలు నిర్వహించారు. పాతబస్తీలోని మసీదులను, వీధులను విద్యుద్దీపాలతో అలంకరించారు. మక్కా మసీదు నుంచి రేపు నిర్వహించవలసిన మిలాద్ ఉన్ నబీ ఊరేగింపును గణేశ్ నిమజ్జనం దృష్ట్యా గురువారానికి వాయిదా వేశారు.

**DESK / PTC / WPY**

**NEW EVE HOCKEY ASIAN CHAMPIONSHIP**

చైనాలోని హులున్‌బుయిర్‌లో జరిగిన ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ 2024లో, భారత్ దక్షిణ కొరియాను 4-1 గోల్స్ తో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. రెండో సెమీ ఫైనల్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ రెండు గోల్స్ చేయగా, ఉత్తమ్ సింగ్, జర్మన్ ప్రీత్ సింగ్ ఒక్కో గోల్ కొట్టారు. దక్షిణ కొరియా జట్టు నుంచి యాంగ్ జిహున్ ఒక గోల్ కొట్టాడు. ఇదిలావుండగా భారత్ రేపు మధ్యాహ్నం జరిగే మ్యాచ్ లో చైనాతో తలపడుతుంది. ట్రోఫీ తొలి సెమీ ఫైనల్‌లో షూటౌట్‌లో పాకిస్థాన్ 0-2 స్కోరుతో చైనా చేతిలో ఓడిపోయింది. టోర్నీలో భారత్ ఒక్కటే ఓటమి ఎరుగని జట్టుగా నిలిచింది. చైనాను 3-0, జపాన్‌ను 5-1, మలేషియాను 8-1, కొరియాను 3-1, పాకిస్థాన్‌ను 2-1 స్కోరుతో భారత్ ఓడించింది.

**NEW EVE HOCKEY ASIAN CHAMPIONSHIP**

**In the Asian Champions Trophy 2024, India are through to the final after thrashing South Korea 4-1 in Hulunbuir, China. Harmanpreet Singh scored two goals while**